
బాలల శ్రీరామకృష్ణ


శ్రీరామకృష్ణ పరమహంస
చెప్పిన కథలు


బాలల శ్రీరామకృష్ణ

కలకత్తా నుండి సుమారు డెబ్భై మైళ్ళ దూరంలో ఉండే ఒక చిన్న పల్లె. ఎక్కడ చూసినా కన్నులకు ఇంపుగా పచ్చని బయళ్ళు. అదే కామార్పుకూరు.



సుమారు నూటయాభై సంవత్సరాల క్రితం ఆ పల్లెలో "క్షుదీరామ్" అనే సద్బ్రాహ్మణుడు ఉండేవాడు. ఆయన భార్య చంద్రమణీదేవి. వీరు దైవభక్తిపరాయణులు, సత్యవ్రతులు; పవిత్ర హృదయులు. కల్లాకపటాలు ఎరుగని పసిపిల్లలవలె ఉండేవారు. ఆ గ్రామస్థుల ప్రేమాదరణలకు, మర్యాదకు పాత్రులైనవారెవరైనా ఉంటే వారీ పవిత్ర దంపతులే!





బీహారు రాష్ట్రంలో 'గయ' ఒక సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం. వేలాది యాత్రికులు గయలో వెలసిన గదాధరుణ్ణి దర్శించేందుకు అక్కడికి వెళ్ళేవారు. క్షుదీరామ్ కూడా తన అరవయ్యవ ఏట ఆ మహావిష్ణువును దర్శించేందుకు తీర్థయాత్రకు వెళ్ళాడు.




గయలో ఉన్నప్పుడు క్షుదీరామ్‌కు ఒక వింత కల వచ్చింది. ఆ కలలో శంఖచక్రగదాపాణి అయిన శ్రీమన్నారాయణుడు కనిపించాడు.






# శ్రీరామకృష్ణ పరమహంస చెప్పిన కథలు



# బావి కప్ప

పల్లెటూరులోని ఒక బావిలో పెద్ద కప్ప ఒకటి వుండేది. ఆ కప్ప అక్కడే పుట్టి పెరగడంవల్ల దానికి వేరే ప్రపంచమే తెలియదు. దానికి తెలిసిందంతా ఆ బావికి గల గోడలు మాత్రమే. ఆ కప్ప ఆ బావినే ప్రపంచంగా అనుకొంది.

ఒకనాడు కుంభవృష్టిగా వర్షం పడనారంభించింది. ఎక్కడ చూచిన నీరు వరదలుగా ప్రవహించసాగింది. ఈ వరదల వల్ల ఎలాగో తప్పించుకొన్న ఒక సముద్రపు కప్ప ఆ బావిలో పడింది. బావికప్ప సముద్రపు కప్పను చూడడంతోనే, "ఎవరయ్యా నువ్వు? ఎక్కణ్ణుంచి వస్తున్నావు? నిన్ను ఇంతకుముందు ఎప్పుడూ చూచినట్లు గుర్తులేదే" అని ప్రశ్నించింది. "నేను సముద్రం నుండి వస్తున్నాను. కుంభవృష్టి వల్ల కలిగిన వరదల కారణంగా ఎలాగో నేను సముద్రం నుండి బయటపడి ఈ బావికి చేరాను. ఈ వర్షం అగే వరకు నాకు ఇక్కడ తలదాచుకునేందుకు కొంత చోటియ్యగలవా మిత్రమా?" అని దీనంగా ప్రార్థించింది సముద్రపు కప్ప. దానికేంలే నీకు కావలసినంత చోటిస్తాను. నాకు మాట్లాడేందుకుకూడ ఇక్కడ స్నేహితులు ఎవరూ లేరు. అందువల్ల నీవు ఇక్కడ వుంటే నాకు చాల ఆనందంగా ఉంటుంది" అంది బావికప్ప.

బావికప్ప, సముద్రపు కప్ప ఇద్దరు ఇప్పుడు మంచి మిత్రులై పోయారు. ఎప్పుడూ కలిసి మెలసి సంతోషంగా వుండేవారు.

భోజనం ముగిసిన తర్వాత బావికప్ప తన స్నేహితునితో, "అదిసరే! నీవు సముద్రం నుండి వస్తున్నానని అన్నావుకదా! సముద్రమంటే ఏమిటి?" అని ప్రశ్నించింది. అందుకు సముద్రపు కప్ప "సముద్రమంటే ఒక పెద్ద జలరాశి. చూపుమేరకు నలువైపుల నీరే కనిపిస్తుంది" అంది. బావి కప్పకు ఏమీ అర్థం కావడంలేదు. అది సముద్రపు కప్పను చూస్తూ తన రెండు కాళ్ళను చాచి, "నీ సముద్రం ఇంత పెద్దదా?" అని ప్రశ్నించింది. సముద్రపు కప్ప పెద్దగా నవ్వుతూ, "మిత్రమా! సముద్రం నీ రెండుకాళ్ళ మధ్య చోటు కంటె చాలా చాలా పెద్దది" అంది. అందుకు బావి కప్ప, తన కాళ్ళను ఇంకా పెద్దవిగా చాచి, "చూడు నీ సముద్రం ఇంత ఉంటుందా!" అని అడిగింది. అందుకు సముద్రపు కప్ప "నా సముద్రం ఇంతకంటె చాలారెట్లు పెద్దది" అని చెప్పింది. బావి కప్పకు సముద్రపు కప్ప మాటలపై సందేహం వచ్చింది. అది బావిలోని ఒక మూలనుండి ఇంకొక మూలకు దూకుతూ, "అయితే నీవు చెప్పే సముద్రం ఇంత పెద్దదై వుంటుంది" అన్నది. సముద్రపు కప్ప ఇంకా పెద్దగా నవ్వుతూ, "మిత్రమా! నీకు ఏమని చెప్పను!

# గుడ్డివాండ్రు - ఏనుగు

ఒక వూరిలో ఒక పాఠశాల ఉండేది. ఆ పాఠశాలకొక ప్రత్యేకత ఉండేది. అదేమిటంటే ఆ పాఠశాల చూపులేని వారికని ప్రత్యేకంగా కట్టబడింది. పుట్టుకతోనే చూపు లేని పిల్లలనందరిని అందులో చేర్పించేవారు. గుడ్డివారు ఏ వస్తువునూ చూడలేరు. కాబట్టి వారికి చదువు చెప్పించడం చాలా కష్టమైన పని. వారు తమ భావనాశక్తిని ఉపయోగించి ఈ వస్తువు ఇలా ఉంటుందని ఊహించుకొని తృప్తిపడవలసిందే.

ఒకనాడు మాస్టారు ఆ చూపులేని పిల్లలకు ఏనుగును గురించిన ఒక కథ చెప్పారు. కథను విన్న బాలురంతా "ఏనుగంటే ఏమీటి మాస్టారూ? అది ఎలాగుంటుంది?" అని ప్రశ్నించారు. అందుకు మాస్టారు, "మీకు నేను ఏనుగును గురించి ఎలా వివరించగలను? అంతకంటె మిమ్మల్ని ఏనుగు ఉండేచోటికి తీసుకువెళ్తాను. దానిని మీరే స్వయంగా తాకి చూచి తెలుసుకోండి" అన్నాడు. పిల్లలందరు చాల సంతోషంగా సరేనన్నారు.

మరునాడు మాస్టారు పిల్లలందర్నీ ఒక సర్కసుకు తీసుకువెళ్ళారు. ఆ సర్కసు కంపెనీ మేనేజరుతో మాస్టారు. ''అయ్యా! ఈ పిల్లలందరు అంధులు, ఏనుగు ఎలాఉంటుందో చూడాలని చాల కుతూహలపడుతున్నారు. దయచేసి మీ వద్ద నున్న ఏనుగును తాకడానికి వారిని అనుమతించండి!" అని అడిగాడు.

గుడ్డివారైన ఆ పిల్లల్ని చూచి జాలివేసింది ఆ మేనేజరుకి! ఒక నౌకరును పిలిపించి, "ఒరేయ్! ఈ పిల్లలందర్ని మన గణేశ్ (ఒక ఏనుగు పేరు) దగ్గరికి తీసుకొని వెళ్ళు! అది మంచి స్వభావం గలది! ఈ పిల్లలకు ఎట్టి హాని చేయదు." అని ఆదేశించాడు.

ఆ నౌకరు పిల్లలను గణేశ్ వద్దకు తీసుకువెళ్ళాడు. గణేశ్ సంతోషంతో పిల్లలనందరిని ఆహ్వానించాడు. పిల్లలు ఒక్కొక్కరుగా ఏనుగును తాకి చూచారు. ఒక పిల్లవాడు దాని పెద్ద చెవిని తాకాడు. "ఓ! ఏనుగు చేటవలె ఉంది" అనుకొన్నాడు తనలో. ఇంకొకడు దాని పాదాన్ని రెండు చేతుల్తో తాకి చూచాడు. "ఓ! ఏనుగు పెద్ద స్తంభంవలె ఉంటుంది" అనుకున్నాడు. ఇంకొకడు దాని తొండాన్ని తాకి చూస్తూ "ఏనుగంటే పెద్ద కఱ్ఱలాగుంటుంది కాబోలు" అనుకున్నాడు. ఇంకొకడు దాని కడుపును బాగుగా నిమురుతూ "ఏనుగంటే పెద్ద బానలా ఉంటుంది కాబోలు" అనుకున్నాడు. దాని తోకను తాకిచూచిన ఇంకొకడు "ఏనుగ ఒక త్రాడులాగుంటుంది" అనుకున్నాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Balala+Sri+Ramakrishna+Sri+Ramakrishna+Paramahamsa+Cheppina+Kathalu**

* * *